# నిజామాబాద్-కామారెడ్డి



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



బుధవారం 17 ఏప్రిల్ 2024 02 పేజీలు


## మహనీయుల త్యాగాల ఫలితంగానే
# నేడు ఓటు హక్కు పొందగలిగాము
### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి, ఏప్రిల్ 16,సూర్య మేజర్ న్యూస్,**

మహనీయుల త్యాగాల ఫలితంగా మనం ఈనాడు స్వేచ్ఛ వాయువులు పీల్చగలుగుతున్నామని, వారి త్యాగాలు వృధా పోకుండా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణకు పాటుపడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో శక్తివంతమైన ప్రజాస్వామ్యంలో ఓటరు భాగస్వామ్యం అంశంపై పొలిటికల్ సైన్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక రోజు వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల వ్యవస్థలో వస్తున్న పరిణామాలు విశ్లేషిస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియలో యువతను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం విన్నూత కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. దేశ సంక్షేమం కోసం సమాజాన్ని చైతన్యం చేయడంలో యువత తమ వంతు పాత్ర పోషించాలని ఆయన అన్నారు. ఓటు హక్కు వినియోగంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశం మెరుగైన స్థితిలో ఉండడం పారదర్శకంగా కీప్యాడ్ ధర ఓటు వినియోగం తెలుసుకోవడంతో పాటు పకడ్బందీ వ్యవస్థ వల్ల 12 గంటల్లో ఫలితాలు వెల్లడిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య విలువలు పూర్వకాలం నుండి ఉన్నాయని వాటిని కాపాడుతూ దేశాభివృద్ధికి రుచికి పాటుపడాలన్నారు. పొలిటికల్ పవర్ తో ఏమైనా చేయవచ్చని దానిని నియంత్రించేది ఓటరు అని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 100% వినియోగించుకోవాలన్నారు. తమతో పాటు కుటుంబ సభ్యులు ఇరుగుపొరుగు వారు స్నేహితులతో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేసేలా అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రఘునాథరావు, స్వీప్ అధికారి వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, ప్రొఫెసర్ కిష్టయ్య, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పి హెచ్ సి కేంద్రాలను సందర్శించిన కలెక్టర్





**సదాశివనగర్ ఏప్రిల్ 16 ,సూర్య మేజర్ న్యూస్**

వేసవి కాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను వైద్య సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సదాశివనగర్, ఉత్తునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో నిల్వ ఉన్న ఆర్ఎస్ ప్యాకెట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉండే విధంగా చూడాలని కోరారు. ప్రతి ఆశ కార్యకర్త వద్ద ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అదనంగా ఉంచాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్, వైద్యులు సాయికుమార్, శిరీష, ఎంపీడీవో సంతోష్, ఎం పి ఓ సురేందర్, పంచాయతీ కార్యదర్శి దేవి సింగ్, సూపర్వైజర్ లీలావతి, ఆరోగ్య విస్తీర్ణ అధికారి నాగరాజు, ఫార్మసిస్ట్ ప్రణయ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాల వల్ల నేడు స్వేచ్ఛగా ఓటు హక్కు
# వినియోగించుకుంటున్నాం...ఆర్డీవో మన్నె ప్రభాకర్

**ఎల్లారెడ్డి ఏప్రిల్ 16 సూర్య మెజర్ న్యూస్**




ఎందరో మేధావుల త్యాగాల ఫలితంగా ఈనాడు స్వేచ్ఛ వాయువులు పీల్చగలుగుతున్నామని వారి త్యాగాలు వృధా పోకుండా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్యా పరిరక్షణకు పాటుపడాలని ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు మంగళవారం స్థానిక మోడల్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆర్డిఓ మన్నె ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం ఆయన కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు,శక్తివంతమైన ప్రజాస్వామ్యంలో ఓటరు భాగస్వామ్యం అంశంపై పొలిటికల్ సైన్స్ విభాగం లో,ఏర్పాటుచేసిన ఒకరోజు వర్క్ షాప్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థలో వస్తున్న పరిణామాలు విశ్లేషిస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియలో యువతను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం విన్నూత కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు దేశ సంక్షేమం కోసం సమాజాన్ని చైతన్యం చేయడంలో యువత తమ వంతు పాత్ర పోషించాలని ఆయన అన్నారు ఓటు హక్కు వినియోగంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశం మెరుగైన స్థితిలో ఉండడం పారదర్శకంగా కీప్యాడ్ ద్వారా ఓటు వినియోగం తెలుసుకోవడంతో పాటు పకడ్బందీ వ్యవస్థ వల్ల 12 గంటల్లో ఫలితాలు వెల్లడిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య విలువలు పూర్వకాలం నుండి ఉన్నాయని వాటిని కాపాడుతూ దేశాభివృద్ధికి కృషి చెయ్యాలని అన్నారు. పొలిటికల్ పవర్ తో ఏమైనా చేయవచ్చని దానిని నియంత్రించేది ఓటరు అని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పూర్తిగా వినియోగించుకోవాలన్నారు. తమతో పాటు కుటుంబ సభ్యులు ఇరుగుపొరుగు వారు స్నేహితులతో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేసేలా అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేంద్ర కుమార్ మండల విద్యాధికారి వెంకటేశం మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ ప్రవీణ్ కుమార్. అసిస్టెంట్ ప్రొఫెసర్ జయ ప్రకాష్ ,లెక్చరర్లు అరుణ్ కుమార్ మరియు మహిళా లెక్చరర్ నాగలీక తో పాటు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను
# పరిశీలించిన ప్రత్యేక అధికారి

**బీర్కూర్, ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్,**

బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూరు మండలం రైతు నగర్ గ్రామంలో ప్రత్యేక అధికారి రాజశేఖర్ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. రైతునగర్ గ్రామంలో వేసవి లో త్రాగు నీటి సమస్య రాకుండా చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యల గురించి ఆరా తీశారు. సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీమతి భారతి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



## గురుకుల బాలుర పాఠశాల ,కళాశాలలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

### - నేత్ర వైద్య సహాయ అధికారి. హరికిషన్ రావు.



**ఎల్లారెడ్డి 16 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

సోషల్ వెల్ఫేర్ బాలుర పాఠశాల లో మంగళావారం ఉదయం జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి సోషల్ వెల్ఫేర్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల లో స్థానిక ప్రభుత్వ సహాయ కంటి డాక్టర్ హరికిషన్ రావు ఆధ్వర్యంలో కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు ఈ కంటి పరీక్ష శిబిరంలో 377 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు ఆప్తతలిక్ హరికిషన్ రావు తెలిపారు అందులో 24 పిల్లలకు దృష్టి లోపం ఇద్దరికీ మెల్ల కన్ను ఉన్నట్లు గుర్తించి వారికి హైద్రా బాద్ లోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రి కి పంపిస్తామని తెలిపారు14మంది విద్యార్థులకు చిన్న చిన్న కంటి లోపాలు వున్న వారికి అవసరమైన మందులు అందించామని అన్నారు ఈ శిబిరంలో మెడికల్ ఆఫీసర్ సంజయ్ కుమార్ .సంగీత. కళాశాల ప్రిన్సిపల్ కృతామూర్తి .పార్మసిస్ట్ రవి తేజ. సిరాజ్ ఆరోగ్య కార్యకర్తలు ఇందిర. సునీత. ఆశ కార్యకర్తలు.సంధ్యదేవి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిధిపేట వాసికి జాతీయ ఉగాది పురస్కారం

**మాచారెడ్డి ఏప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్**



పాల్వంచ మండలంలోని పరిధిపేట గ్రామానికి చెందిన జానపద కళాకారుడు కర్రోళ్ల దేవ గౌడ్ కు మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ ఉగాది జాతీయ పురస్కారాన్ని అందజేశారు. మంగళవారం ఆన్లైన్ ద్వారా ఈ పురస్కారాన్ని అందుకున్నట్లు దేవాగౌడ్ తెలిపారు బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తించిన సంస్థ వారు దేవ గౌడ్ కు ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు దేవా గౌడ్ ను అభినందించారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు వీడ్కోలు

**సదాశివనగర్ ఏప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్ ) నందు ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. రాధిక, వైస్ ప్రిన్సిపల్ వి. రేణుక, అకాడమిక్ కో ఆర్డినేటర్ కే.వనజ మరియు అధ్యాపకులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తద నంతరం విద్యార్థులు వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. మిస్ ఫేర్ వెల్ గా శ్రీహిత మరియు ఫస్ట్ రన్నర్ అప్ గా నందిని లు గెలుపొందారు. వీరిని కిరీటం తో ప్రిన్సిపల్ డాక్టర్ వి.రాధిక సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రూప్ వన్ పరీక్షను పగడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్,**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జూన్ 9న నిర్వహించే గ్రూప్ వన్ పరీక్ష పగడ్బందీగా నిర్వహించుటకు అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ ద్వారా నిర్వహించే గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పరీక్షలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు ముందస్తు



చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కేటాయించిన అభ్యర్థులకు అనుగుణంగా కామారెడ్డి పట్టణంలో 12 పరీక్ష కేంద్రాలను గుర్తించామని అన్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించవలసిన బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్ లదేనని, యువత భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని, ఏటువంటి చిన్న తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా అదికారులతో సమన్వయం చేసుకుంటూ ముందస్తుగా పరీక్షా కేంద్రాలను సందర్శించి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. డిపార్ట్మెంట్ అధికారులను లైన్స్ కార్డ్ బృందాలను రూట్ అధికారులను ఏర్పాటు చేసుకోవాలన్నారు పత్రాలను సాంగ్ రూమ్ లో భద్రపరచాలని జవాబు పుత్రాలను జాగ్రత్తగా రవాణా చేయాలన్నారు అభ్యర్థులను సునిశితంగా పరిశీలించి బయోమెట్రిక్ విధానం ద్వారా పరీక్ష హాల్లోకి లోపలికి అనుమతించవలసిన బాధ్యత ఉంటుందని ఎలక్ట్రానిక్ వస్తువులు చరవాణి అనుమతించరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి కేంద్రం సీసీ కెమెరాలు ఉండేలా చూడాలన్నారు గదులలో సరైన వెలుతురు ఉండేలా చూడాలని ఎట్టి పరిస్థితులలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని మంచినీరు టిఆర్ఎస్ ప్యాకెట్లు ప్రధమ చికిత్సకు ఆశా కార్యకర్తలను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని 144 సెక్షన్ అమలు చేయాలని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, ఆర్డిఓ రంగనాథ రావు, డీఈఓ రాజు, సహాయ పరీక్షల కమిషనర్ లింగం, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, తహసీల్దార్ జనార్ధన్, విద్యుత్, వైద్య ఆరోగ్యశాఖ నుండి ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పల్లకి సేవ

**మాచారెడ్డి ఏప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధానంలో మంగళవారం రోజు మండలానికి చెందిన హనుమాన్ స్వాములు స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు అనంతరం గురుస్వామి రాజయ్య హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన వివిధ గ్రామాల హనుమాన్ స్వాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.



## మండలంలో టిఆర్ఎస్ కు బిగ్ షాక్.. కాంగ్రెస్‌లో చేరిన 500 మంది

**బిక్కనూర్ ఏప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మండలంలోని 13 గ్రామాల నుండి 500 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో డిసిసిబి ఉమ్మడి జిల్లాల డైరెక్టర్లు లింగాల కృష్ణ గౌడ్, గాండ్ల సిద్ధ రాములు, ఇసన్నపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుడిసె రాములు,



మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్ తో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు ముకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ బిఆర్ఎస్ హాయంలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, చదువుకున్న యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా గల్లి గల్లి కి బెల్టు షాపులు పెట్టి మద్యానికి బానిసలుగా చేశారని, మద్యం అమ్మిన కెసిఆర్ కూతురు ఇప్పుడు బీహార్ జైల్లో ఉందని, త్వరలో కేసీఆర్ కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ కు మండలం నుండి పదివేల మెజార్టీ తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు నర్సింలు యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వయోవృద్ధులు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకోండి

**బాన్సువాడ, ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్,**

జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇంటి వద్దనే ఉండి ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటు పొందడానికి వయోవృద్ధులు, దివ్యాంగులు వారి వారి వివరాలను, అధికారుల వద్ద వారి కుటుంబీకులు నమోదు చేయవలసిందిగా బాన్సువాడ నియోజకవర్గపు కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి సూచించారు. ఈనెల 20వ తారీకు వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. బాన్సువాడ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఆయా బూతుల్లో ఉన్నటువంటి, వయోవృద్ధులు, దివ్యాంగుల వివరాలు ఈనెల 20వ తేదీలోగా నమోదు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పక్రియలో కాంగ్రెస్ కార్యకర్తలు చురుగ్గా పాల్గొని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా కృషి చేయాలని సూచించారు.

## రాములోడి కళ్యాణానికి రానున్న ఎమ్మెలే

**లింగంపేట్ 13 సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండలంలోని మోతె గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి మహోత్సవానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు పాల్గొంటారని లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ తెలిపారు.బుధవారం మోతె గ్రామంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముని కళ్యాణ మహోత్సవం ఘనంగా జరుగుతుందని అట్టి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేస్తారని ఆయన పేర్కొన్నారు.

